

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

16 మార్చి ,2025 ఆదివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హెూమా లేక..
# వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా?



రేవంత్ రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, మార్చి 15:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి ( సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావే శాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివ రకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.."కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేప లేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరు. రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి.

ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరు లుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అద్దె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్టేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని" చెప్పారు.కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు

## రెండోసారి నేనే ముఖ్యమంత్రిని..

**మొదటిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ఓట్లు వేశారు**
**రెండోసారి నా మీద నమ్మకంతో ఓట్లు వేస్తారు**
**శాసనమండలి ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి**

రాష్ట్రానికి రెండోసారి కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మొదటిసారి బీఆర్ఎస్ పార్టీ మీద వ్యతిరేకతతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారని, రెండోసారి తన మీద నమ్మకం ఉంచి జనం ఓట్లు వేస్తారని ధీమా వ్యక్తంచేశారు. శాసనమండలి ప్రాంగణంలో శనివారం ఆయన మీడియాతో ముచ్చటించారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కుంటామని, సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల కోట్ల రుణమాఫీ జరిగిందని, ఒక్క కుటుంబంలో నలుగురు ఉంటే అందరికీ రుణమాఫీ చేశామని, అటువంటి ఉమ్మడి కుటుంబాలలోని వారు కోటి మంది ఉంటారని చెప్పుకొచ్చారు.

కోటి మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తామని, వారు వేసే ఓట్లతోనే గెలుస్తామని అన్నారు. రాష్ట్రంలో కులగణన ఇప్పుడు కాకుంటే ఇక ఎప్పటికీ కాకపోయేదని, ప్రజలెవరైనా ఆస్తులు, అప్పుల గురించి తప్పుగా చెప్పవచ్చేమో కానీ కులాన్ని ఎవరూ తప్పుగా చెప్పరు అని అన్నారు. జనాభా లెక్కల గురించి కేంద్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను అడిగిందని, దీని ప్రకారం 2026లో జనాభా లెక్కలు పూర్తిచేసి 2027లో నోటిఫై చేస్తారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు అనుగుణంగా కేంద్రం డీలిమిటేషన్‌కు సమాయత్తం అవుతుందని, ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవద్దని తాము ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.

## 31లోగా రైతుభరోసా వేస్తాం

ఈ నెల 31వ తేదీలోగా రైతులందరికీ రైతుభరోసా సాయం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అసెంబ్లీలో సమాధానమిచ్చారు. రైతబంధు కింద గత ప్రభుత్వం ఒక్కో ఎకరానికి ఏడాదికి రూ.10 వేలను అందించిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.12 వేలకు పెంచి అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుభరోసా నిధులను విడతల వారీగా విడుదల చేస్తున్నామని తెలిపారు. పులిచింతలతో తెలంగాణకు నష్టం లేదు: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏపీ ప్రభుత్వం నిర్మించిన పులిచింతల ప్రాజెక్టుతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను వదులుకునే ప్రసక్తే లేదని అన్నారు. కృష్ణాజలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని శాసనసభలో బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి లేవనెత్తిన అంశంపై మంత్రి స్పందించారు. కృష్ణా జలాల్లో తెలంగాణా వాటాను తేల్చేందుకు కేంద్రం వద్ద పోరాడుతున్నామని చెప్పారు

# మంత్రి మాస్
# వార్నింగ్

**సోషల్ మీడియాలో తన ఫోటోలు మార్ఫింగ్ చేసి,మానసిక క్షోభకు గురిచేశారని మంత్రి సీతక్క ఆవేదన**

**అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని దుర్మార్గంగా చిత్రీకరిస్తున్నారు..**

**ఓ రకంగా చూపుతున్నారని మంత్రి మండిపాటు- సోషల్ మీడియాను మంచికి వాడాలే తప్ప చెడుకు కాదన్న మంత్రి**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, మార్చి 15:** సోషల్ మీడియా లో తన ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసిక క్షోభకు గురి చేశారంటూ మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధాన్నీ కొంతమంది దుర్మార్గులు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా వల్ల తాను కుమిలిపోయానని, దాన్ని కట్టడించడం చాలా అవసరమని అన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారని, దాంతో తాను డీ మోరల్ అయినట్లు సీతక్క వెల్లడించారు. సోషల్ మీడియాను బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారానికి వాడుతోందని, అది కుటుంబాలను బజారుకీడుస్తోందని మండిపడ్డారు. సోషల్ మీడియా దుష్ప్రచారం గురించి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం తామందరికీ రిలీఫ్ అనిపించిందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు రాజకీయాల్లో ఎదగడమే చాలా కష్టమని, అలాంటిది తాము ఈస్థాయికి వస్తే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ ఆగ్రహించారు. సోషల్ మీడియాను సోషల్ సర్వీస్‌కు వాడుకున్న తానూ అందరిలాగానే ఇబ్బందులకు గురైనట్లు చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో ఎంతో సర్వీస్ చేశానని, దానిపైనా సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శించారంటూ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు.

బాడీ షేమింగ్, ఫొటోలు మార్ఫింగ్, అనని మాటలు అన్నట్లుగా చూపిస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారం చేపటిన నాటి నుంచి మాపై ఈ దాడులు మరీ ఎక్కువైపోయాయంటూ ఆరోపించారు. అన్నాచెల్లెళ్లు చేతిలో చెయ్యి వేసుకున్నా మరోరకంగా చూపుతున్నారని మంత్రి మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచికి వాడాలే తప్ప చెడుకు కాదంటూ హితవు పలికారు. అబద్ధాలపైనే బీఆర్ఎస్ నడుస్తోందని, ఏ రోజుకైనా నిజమే గెలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా బురద చల్లుతున్నారని, కడుక్కోవడం తమ వంతు అవుతోందంటూ మంత్రి సీతక్క చెప్పారు.

**రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్..**

సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టుల ముసుగులో అసాం ఘిక భాష వాడితే ఊరుకునేది లేదంటూ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఇలాంటి భాషా ప్రయోగాన్ని తెలంగాణలో ఎప్పుడూ చూడలేదంటూ ఆయన చెప్పుకొచ్చారు. నోటికి వచ్చింది మాట్లాడి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు రేవంత్ రెడ్డి. జర్నలిస్టులకు సైతం విధివిధానాలు రూపొందిస్తామని, అవసరమైతే ప్రత్యేక చట్టాలు తయారు చేస్తామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతలు ఆత్మగౌరవం చంపుకుని దిగజారుడు రాజకీయాలు చేయరంటూ ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఇలాంటి సంప్రదాయం ఎప్పుడూ లేదని, భవిష్యత్‌లో ఇలాగే తప్పుగా మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# నేడు స్టేషన్ ఘన్‌పూర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

**జనగామ-నవభూమి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఆదివారం రానున్నారు. నియోజకవర్గంలో రూ. 800 కోట్లతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 50 వేల మందితో శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ శ్రేణులు కూడా ఏర్పాట్లను పరిశీలిస్తున్నాయి. సీఎం సభ కోసం జనాన్ని తరలించేందుకు అధికారులు 260 ఆర్టీసీ బస్సులను సిద్ధం చేశారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేస్తున్నారు. సభకు వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు స్టేషన్‌ఘన్‌పూర్ శివారు శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు సీఎం రేవంత్ చేరుకుంటారు.వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను, ఇందిరా మహిళా శక్తి బస్సులను సందర్శిస్తారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.45.5 కోట్లతో ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, రూ.5.5 కోట్లతో నూతన డిగ్రీ కాలేజీకి శంకుస్థాపన చేస్తారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు, రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్లతండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

# బ్రాహ్మణపల్లి పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం



**పరిగి,మార్చి 15 (నవభూమి)-** దోమ మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఇంగ్లీషులో నేచర్స్,టైమింగ్, చెట్లు, నదుల గురించి చాలా చక్కగా వివరించారు. తమ పిల్లలు ఇంగ్లీషులో వివరించడం చూసి ఉపాధ్యాయులకు తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,ఉపాధ్యాయులు రఘువీర్,రేణుక గ్రామ అధ్యక్షులు బోయ రవి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రఘురాం, వెంకటయ్య, హనుమయ్య, నర్సింలు,చేగురి శీను,మై బిల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు

# దుబ్బాక అభివృద్ధి లక్ష్యంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం. సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**చేగుంట మార్చ్ 15 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామం సీసీ రోడ్లు నిర్మాణంకు 10 లక్షల రూపాయల నిధులు ద్వారా మంజూరు చేయించి పనులు ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్ మేకల పరమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంగళరావు యువ నాయకులు శ్రీకాంత్ విజయపాల్ రెడ్డి అంకన్న గారి సాయికుమార్ అన్న ఆంజనేయులు, చౌదరి శ్రీనివాస్, నర్సింలు స్టాలిన్ మాసాపేట శ్రీనివాస్ సతీష్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భగవద్గీత కంఠస్థ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మాదినేని ఉషారాణి

**ఏన్కూరు, నవభూమి, మార్చి 15 :** ఏనుకూరు గ్రామానికి చెందిన ఉషారాణి కామేపల్లి మండలం జాస్తి పల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబంలో పుట్టి పెరిగి పదవ తరగతి వరకు చదువు పూర్తయింది. ఏనుకూరు గ్రామానికి చెందిన మాదినేని బాబురావు కుమారుడు మాదినేని అశోక్ సతీమణి శనివారం రోజు మైసూర్ దత్త పీఠం నుంచి నిర్వహించిన భగవద్గీత పోటీలో 18 అధ్యాయాలు 700 శ్లోకాలు కంఠస్థం చేసి భగవద్గీత పోటీ లో గోల్డ్ మెడల్ సాధించారు. దీంతో మండలంలోని విజ్ఞానవేత్తలు మండల ప్రజలు పలువురు ఆమెను అభినందించారు.

# పెండింగ్ బిల్లులపై ప్రభుత్వ హామీల అమలు ఎప్పుడు?

■ **టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్**




**మహబూబాబాద్ టౌన్ మార్చి 15, నవభూమి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.ఎఫ్) మహబూబాబాద్ మండల కార్యకర్తల సమావేశం స్థానిక టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు వై. యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ, మార్చి 2024 నుండి ఇప్పటివరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్, జి.ఐ.ఎస్, టి.ఎస్.జి.ఎల్.ఐ, జెడ్పి.జి.పి.ఎఫ్ తుది చెల్లింపులు, లీవ్ ఎన్కాష్మెంట్ బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల విషయంలో హైకోర్టును ఆశ్రయించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గెలుపొందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పెండింగ్ బిల్లులు చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం జెడ్పి.జి.పి.ఎఫ్ సెక్షన్లు మారిన తరువాత కుమార్తె వివాహం, గృహనిర్మాణం, ఆరోగ్య అవసరాల కోసం జెడ్పి.జి.పి.ఎఫ్ లోన్, పార్ట్ ఫైనల్, టి.ఎస్.జి.ఎల్.ఐ లోన్లు తీసుకోవాలని దరఖాస్తు చేసిన ఉద్యోగులకు ఇప్పటివరకు ఒక్క పైసా చెల్లించకపోవడం విచారకరమని విమర్శించారు. ఉద్యోగుల పొదుపు పై వారికి హక్కు లేకుండా చేయడం అన్యాయం అని అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల వెల్లడించిన పదివేల కోట్ల పెండింగ్ బిల్లులను మార్చి లోగా చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్, పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సైదులు పాషా, మండల కమిటీ సభ్యులు కె. పద్మావతి, బిక్షపతి, కోరె. నవీన్, జంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కందవాడ వాగు పునర్నిర్మాణ చర్యలు చేపడతాం

■ **జిల్లా ఇరిగేషన్ డిఈ వెంకటరమణ**

■ **నవభూమి కథనానికి ఇరిగేషన్? అధికారుల స్పందన**

■ **రెవెన్యూ శాఖ డి మార్కింగ్ నివేదికతో కాలువ పునర్నిర్మాణ చర్యలు చేపడతాం**

■ **చేవెళ్ల ఇరిగేషన్ ఏఈ ఫక్రూనిస బేగం**





**చేవెళ్ల, మార్చి 15 నవభూమి :** కబ్జా కోరల్లో కందవాడ వాగు అన్న శీర్షికన నవభూమి పత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి ఇరిగేషన్? అధికారులు స్పిందించారు. చేవెళ్ల మండలం కందవాడ ? గ్రామంలోని సర్వేనెంబర్ 516 లోని ?నుంచి వెళుతున్న (కోలోడుక ) పెద్ద కాలువ కొంత మంది మట్టితో నింపి చదును చేసిన విషయాన్ని నవభూమి వెలుగులోకి తీసుకు వచ్చింది. ఇరిగేషన్ డీఈ వెంకటరమణ, చేవెళ్ల ఇరిగేషన్ ఏఈ ఫక్రూనిస బేగం లు శనివారం వాగు కబ్జా జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. మల్లారెడ్డి గూడ నుంచి ఈసీ వాగులోకి వెళుతున్న వాగు 10 మీటర్లు ఉండాల్సి ఉండగా గతంలోనే వాగు కుచించుకుపోయి 2 మీటర్లకు చేరింది. తాజాగా 2 మీటర్లు ఉన్న వాగును 516 లో భూమికొన్న వారు మరో 2 మీటర్లు మట్టి నింపడంతో వాగు పూర్తిగా కుచించుకు పోయిందని?, ఆక్రమనపై రెవెన్యూ శాఖ పూర్తి నివేదికతో కాలువ పునర్నిర్మాణ చర్యలు చేపడుతామని చేవెళ్ల ఇరిగేషన్ ఏఈ ఫక్రూనిస బేగం తెలిపారు. కందవాడ (కోలోడుక )వాగు పునర్నిర్మాణ చర్యలు చేపడుతాం – ఇరిగేషన్ ఏఈ ఫక్రూనిస బేగం. మట్టిపూడ్చివేతతో కబ్జాకు గురైన ఆక్రమణను తొలగించి వాగు పునర్నిర్మాణ చర్యలు చేపడతామని ఇరిగేషన్ ఏఈ ఫక్రూనిస బేగం తెలిపారు . వాగు అక్రమనపై రెవెన్యూ శాఖ డి మార్కింగ్ నివేదికతో కాలువను పునర్నిర్మాణ చర్యలు చేపడుతామని ఏఈ ఫక్రూనిస బేగం తెలిపారు.

# వేలిముద్రలు పడక ఇబ్బంది పడుతున్న తాపీ మేస్త్రీలు

■ **లేబర్ కార్యాలయాల్లో ఐరీస్ మిషన్లు ఏర్పాటు చేయాలి**

■ **కార్మికులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి**

■ **భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి**



**రామగిరి మార్చి 15 నవభూమి:** తాపీ పని చేస్తున్న మేస్త్రీలకు క్లెయిమ్స్ రెన్యువల్ చేసే సమయంలో వేలిముద్రలు పడక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడంతో సిమెంటు పని చేస్తున్న తాపీ మేస్త్రీలకు వేలిముద్రలు పడక సంక్షేమ పథకాల వల్ల వచ్చే డబ్బులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. క్లెయిమ్స్ మరియు కార్డు రెన్యువల్ చేసే సమయంలో సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. వెంటనే ఆన్లైన్ సమస్యలను మెరుగుపరిచి కార్మిక శాఖ కార్యాలయాల్లో, మీసేవ కేంద్రాలలో "ఐరిష్" మిషన్ ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ క్లెయిమ్స్ లను త్వరగా పరిష్కరించాలన్నారు. 55 సంవత్సరములు నిండిన కార్మికులకు 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ప్రమాద బీమా 10.లక్షల రూపాయలు, సాధారణ మరణం 5.లక్షలు, మ్యారేజ్ గిఫ్ట్, మరియు మెటర్నిటీ 1.లక్ష ఇవ్వాలని, నిర్మాణ కార్మికులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, అడ్డాల వద్ద రెస్ట్ షెడ్, టాయిలెట్, కనీస సదుపాయాలు కల్పించాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, కొయ్యడ సంపత్,కుసుమ సురేష్, బండి తిరుపతి,రాములు, రాజమల్లు, రమేష్, అంజయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యశస్విని రెడ్డి , ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి మార్చి 15(నవభూమి):** రాయపర్తి మండలం సన్నూరు, శివారాంపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు చెందిన రాజు-సంధ్యల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. తొర్రూరు రెడ్డి గార్డెన్లో జరిగిన ఈ వేడుకకు పలువురు రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి హనుమాన్ల యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట నియోజకవర్గంలోని ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటీయూ యూనియన్‌లో పలువురి చేరిక



**రామకృష్ణాపూర్-నవభూమి-** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) లో శనివారం కె కె 5 గని పలువురు కార్మికులు చేరారు.చేరిన కార్మికులను బ్రాంచ్ అధ్యక్ష,కార్యదర్శులు వెంకటస్వామి,అల్లి రాజేందర్ యూనియన్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఐటీయూ యూనియన్ గత కొన్ని సంవత్సరాలుగా సొంతింటి కల, ఇతర సమస్యల మీద చేస్తున్న ఆందోళన,పోరాటాల కార్యక్రమాలను గమనించిన కార్మికులు అన్నిగనుల్లో చేరడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఆదర్శ్, విద్యాసాగర్,కార్మికులు పాల్గొన్నారు

# సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి15:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు జమలాపురం గ్రామానికి చెందిన కొర్రపూల శోభనాద్రి-సీతారావమ్మ దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తు న్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.అన్నదానం చేయదలచిన వారు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరుమీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్,ఉపాధ్యక్షు రాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్,కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,కాకుమాను లీలాకృష్ణ,సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# ఆర్ అండ్ ఆర్ కాలనీలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- తాగునీటి సమస్య పరిష్కారానికి సింగరేణి కృషి చేయాలి
- రోడ్డు, కాల్వల మళ్ళింపు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ఓసిపి-2, లద్నాపూర్, రాజాపూర్, గ్రామాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్



**రామగిరి మార్చి 15 నవభూమి:** సింగరేణికి సంబంధించి లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ 2, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, లద్నాపూర్ గ్రామంలో ఉన్న ఇండ్ల క్రింద ఉన్న 88 ఎకరాల భూమిని సైతం తప్పనిసరిగా సింగరేణి కు అప్పగించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లద్నాపూర్ గ్రామ ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు మళ్లింపు, నీటి పారుదల శాఖ కాల్వల మళ్ళీంపు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. లద్నాపూర్ గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో రాబోయే శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సమస్య లేకుండా సింగరేణి అధికారులు చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిసెంబర్ 4, 2024 నాడు వచ్చిన స్వల్ప భూకంపం వల్ల పెద్దపల్లి మంథని రోడ్డు, కాల్వలో చిన్న క్రాక్స్ ఏర్పడ్డాయని, వీటిని సరి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సింగరేణి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, రామగిరి తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా న్యూ శ్రీనివాస మొబైల్స్ ప్రారంభం

- ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్
- యువత స్వయం ఉపాధితో ఎదగాలి
- డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి





**చేవెళ్ల, మార్చి 15 నవభూమి :** చేవెళ్లలో న్యూ శ్రీనివాస మొబైల్స్, శావోమి ఎమ్ఐ ప్రారంభం ఘనంగా జరిగింది. చేవెళ్లలో అత్తెలి రవీందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన న్యూ శ్రీనివాస మొబైల్స్, శావోమి ఎమ్ఐను చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పామేన భీమ్ భరత్ , కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలకోసం ఎదురుచూడకుండా, స్వయం కృషితో, స్వయం ఉపాధి కల్పనతో ఎదగాలని అన్నారు. పట్టుదల ఉంటే జీవితంలో యువత సాధించలేనిది ఏది లేదని అత్తెలి రవీందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి లు నిరూపించారని వారు అభినదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, న్యూ శ్రీనివాస మొబైల్స్, శావోమి ఎమ్ఐ యాజమాన్య నిర్వాహకులు అత్తెలి రవీందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

- సింగరేణి యువ బలగం సభ్యులు స్పందిస్తున్న తీరు హర్షనియం
- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి



**రామగిరి మార్చి 15 నవభూమి:** అర్జీ- 3 ఏరియాలోని ఓసిపి- 2 లో ఈ పి ఆపరేటర్ పాల కృష్ణ మూర్తి వారి కూతురు కోమలి మరియు హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న డేగ నరేష్ గార్ల జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు కూరగాయలు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం, మా మిత్రుడు మేకల మారుతి యాదవ్ ద్వారా సింగరేణి యువ బలగం టీంకి కుటుంబ పరిస్థితి చెప్పగానే స్పందించి సహాయం చేసిన పాల కృష్ణమూర్తి , డేగ నరేష్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి ఆలోచనతో ప్రారంభించిన యువ బలగం టీంకు వస్తున్న స్పందన చూస్తుంటే సమాజంలో సేవ చేసేవారికి ఒక వేదికగా అనతి కాలంలోనే నిలవడం వీరి యొక్క నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనం. ఇలాంటి పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్, మత్రి ఓదెలు కొట్టే స్వామి నీర్ల రాయమల్లు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ







**మహబూబాబాద్ టౌన్, మార్చి 15, నవభూమి:** స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో, తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (అమెరికా) సహకారంతో, మహబూబాబాద్ జిల్లా పరిధిలోని జెడ్పీ హై స్కూల్ శనిగపురం, జెడ్పీ హై స్కూల్ అమనగల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి శనిగపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, అమనగల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్ఫూర్తి సంస్థను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థుల శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సంస్థ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని పేద విద్యార్థులకు సహకారం అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి మెరుగైన భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎల్లప్పుడూ పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తుందని, మౌలిక సదుపాయాలు, అవసరమైన సాయం అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. పరీక్షలకు చక్కగా సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, ప్రభాకర్, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఒగ్గు కథ కళాకారుడు "సింగరవేణి" కి ఉగాది పురస్కారం

**రామగిరి మార్చి 15 నవభూమి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు సింగర వేణి మల్లేష్ యాదవ్ కు ఉగాది పురస్కారం దక్కింది. తార ఆర్ట్స్ అకాడమీ వారు శు క్రవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో విశ్వ వాసు నామ ఉగాది కళోత్సవం - 2025 ఉగాది పురస్కారాలను అందజేశారు. జానపద కేటగిరీలో జానపద ఒగ్గు కథ కళాకారుడు మల్లేష్ యాదవ్ ఉగాది పురస్కారానికి ఎంపిక కాగా సినీ ఆర్టిస్ట్ సుమన్, ఐఏఎస్ పరికిపండ్ల నరహరి చేతుల మీదుగా అందుకున్నారు. తన కళను గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేయడంతో పాటు, ప్రాచీన కళలను ప్రోత్సహిస్తున్న తార ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ అధ్యక్షులు సంకె రాజేష్ తో పాటు, అకాడమీ సభ్యులకు మల్లేష్ యాదవ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



## రామగిరి మండలంలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్



**రామగిరి మార్చి 15 నవభూమి:** రామగిరి మండలంలో ఆధార్ కేంద్రాలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. త్వరగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రామగిరి మండల తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దృష్ట్యా సుమారు 40,000 మంది జనాభా కలిగిన అతి పెద్ద మండలం. జనాభా ప్రతిపాదికన రామగిరి మండలంలో మూడు లేదా నాలుగు ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉండాలి కానీ ఇక్కడ ఒక్క ఆధార్ కేంద్రం కూడా అందుబాటులో లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, ఆధార్ కార్డు సవరణల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. చిన్నపిల్లల మరియు ఆడపిల్లల ఆధార్ అప్డేట్ లేకపోవడంతో ఆర్టీసీ బస్సులలో వారి యొక్క ఆధార్ కార్డు అంగీకరించడం లేదు దీంతో ప్రజలు ఉచిత బస్సు సౌకర్యం పొందలేకపోతున్నారు. కావున ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను గ్రహించి మండలంలో జనాభాకు సరిపడు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు మరియు బిజెపి నాయకులు నాంసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలంలో 108 అంబులెన్స్‌ను సేవలను ఉపయోగించుకోండి

### మండల వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్,, అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం




**వీపనగండ్ల మార్చి 16 నవభూమి-** వీపనగండ్ల,చిన్నంబావి మండలాల్లోని ప్రజలు అత్యవసర సమయాలలో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, 108 అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం తెలిపారు. ఉమ్మడి మండలంలో ఆయా గ్రామాల్లో ఎవరైనా ఎటువంటి అత్యవసరపరిస్థితి లోనైనా మహిళలకు పురిటి నొప్పులు ( ప్రెగ్నెన్సీ) వచ్చినప్పుడు, వాహన ప్రమాదాలు(యాక్సిడెంట్) జరిగినప్పుడు, పాయిజన్ (పురుగులమందు త్రాగడం)బ్రీతింగ్ గుండెనొప్పి, కొట్టుకొని గాయపడినప్పుడు వంటి సంఘటనలు, అంతేకాక పాము,తేలు,కుక్క కాటు,వాంతులు, షుగర్, బిపి, ఎక్కువైనా,తక్కువైనా పెద్ద ఆసుపత్రులకు వెళ్లి మెరుగైన చికిత్స చేయించుకోవడానికి అంబులెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ముఖ్యంగా మహిళలు కాన్పు కోసం సొంత వాహనంలో కాకుండా 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.

## బాధిత కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బియ్యం నూనెల పంపిణీ



**రాయపర్తి మార్చి 15 (నవభూమి)** రాయపర్తి మండలం దుబ్బ తండగ్రామంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు దేదావత్ తర్యా ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ ఇంచార్జి పరుపాటి రవీందర్ రెడ్డి, ఎండీ యూసఫ్ స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ దేదావత్ వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్ పార్టీ ముఖ్య నాయకులు దేదావత్ రవి, మేగ్య నాయక్, విజయ్, హరి, దేదావత్ రామ్ చందర్, ఉపేందర్, డంగి శ్రీను, డంగి సాయిరాం, మంగీలాల్,తదితరులు పాల్గొన్నారు

## అయిత వెంకన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు





**రాయపర్తి మార్చి 15 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత వెంకన్న ,నిన్న సాయంత్రం ఆనారోగ్యం తో మరణించగా ఈ రోజు వారీ పార్థివ దేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల పార్టీ నాయకులు గారే బిక్షపతి,మల్యాల నరసింహమూర్తి, ఎండి గౌస్,అయిత కమలాకర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు

## ఖమ్మం మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, మార్చి 15 (నవభూమి ప్రతినిధి)** ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు లోక్ సభలో బి ఆర్ ఎస్ పార్టీ పక్ష నేత నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి,వైరా నియోజకవర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు హాజరయ్యారు.కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం నూనె పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి15 (నవభూమి):** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ చందు పాషా కుమారుడు ఎండీ నజీర్(9 సంవత్సరాల) ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు చెన్నబోయిన యాకయ్య, ఎండీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# మీ భవిష్యత్తు లక్ష్యాలు నిర్ధారించుకోండి: మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రాధాకృష్ణ



**చేగుంట 15/03/25 నవభూమి-** చేగుంట మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను ఆకస్మిక తనిఖీ చేసిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కంప్యూటర్ ల్యాబ్ ను, తరగతి గదులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యాలను నిర్ధారించుకొని వాటిని సహకారం చేసే విధంగా ప్రయత్నం చేయాలని, విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని, ఒక సమయపాలన పట్టికను ఏర్పాటు చేసుకొని చదవాలని, మీకు ఏమైనా సబ్జెక్టులలో సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ సుదర్శన మూర్తి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రఘుపతి, ఉపాధ్యాయులు విజయలత, చల్లా లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి, రాజేశ్వర్, వెంకటేష్, శారద, రాధా, రేఖ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఒంటిపూట బడులు

**ఏర్రుపాలెం,నవభూమి,మార్చి 15 :** మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శనివారం ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి. ఎంఈఓ మురళీమోహన్రావు మాట్లాడుతూ వేసవికాలం ఎండలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలతోఈరోజు నుంచి మండలంలో ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలకు శనివారం నుంచి ఒంటిపూట బడులు ఏప్రిల్ 23 వరకు కొనసాగుతాయని అన్నారు.ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారని తెలిపారు.ఈ నెల 21వ తేదీ నుండి పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో ఆ పరీక్షలు ముగిసే వరకు మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు జరుగుతాయని తెలిపారు.

# జెకె ఓసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు

**టేకులపల్లి మార్చి 15 నవభూమి ప్రతినిధి:** ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోయగూడెం ఓసిలో ఉదయం షిఫ్ట్ లో ఫిట్ మీటింగ్ నిర్వహించారు. వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా మనుగడకు జెకె ఓసి విస్తరణ ప్రాజెక్టు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్యపోరాటాలు అవసరమని, అందుకు ఎఐటియుసి కార్యాచరణకు పూనుకుంటుందని వారు తెలిపారు. రాజకీయ జోక్యం వలన సింగరేణి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, గత బిఆర్ఎస్ పద్ధతిలో కాంగ్రెస్ నడుస్తోందని డిఎంఎఫ్, సిఎస్ఆర్ తదితర నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వారు దుయ్యబట్టారు. యాజమాన్యం ఎమ్మెల్యేలు, సోకాల్ లీడర్లుకు దాసోహం అంటున్నారని, కోడ్ ఆఫ్ డిసిప్లెన్ మరిచారని, గుర్తింపు, ప్రాతినిధ్యం సంఘాలతో చర్చించకుండా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ నెల 7,8 తేదీల్లో సిఎండి స్థాయిలో జరిగిన మీటింగ్ లో ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సొంత ఇంటి పథకం, వడ్డీ లేని రుణం, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు, ఎన్-1 ప్లేడే పద్ధతి ఎత్తి వేయాలని, ప్రస్తుతం వున్న జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్ల పేర్లను మార్చి, జనరల్ అసిస్టెంట్ గా చేయాలని, పేరెక్స్ పై ఇంకంటాక్స్ కోలిండియా



మాదిరిగా సింగరేణి కార్మికులకు రీఅంబర్స్మెంట్ చేయాలని తదితర అంశాలపై యాజమాన్యంతో పూర్తి స్థాయిలో మాట్లాడడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన యాజమాన్యం త్వరలో పరిష్కరిస్తామని అన్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, కెఓసి ఫిట్ సహాయ కార్యదర్శులు షెక్ సర్వర్, బానోత్ బాలాజీ, షిఫ్ట్ ఇంచార్జిలు సద్దాం హుస్సేన్, కరుణ, శంకర్, సామల శ్రీనివాస్, శ్యామ్ సుందర్, బాలు కుమార్, రాజ్ కుమార్, షేక్ ఇబ్రహీం, బండి సీతారాములు, కనకరాజు, వేంకటనర్సయ్య, ఉమేష్ కుమార్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలు విరమించిన సైలో బంకర్ బాధితులు





**సత్తుపల్లి, నవభూమి, మార్చి 15 :** మండల పరిధిలోని కిష్టారం గ్రామం లో సింగరేణి నిర్మించిన సైలో బంకర్ ను పూర్తి గా తొలిగించాలి అని 34 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న అంబేద్కర్ నగర్ కాలనీ, బిసి కాలనీ ప్రజలు శనివారం మధ్యాహ్నం నుంచి రిలే నిరాహార దీక్షను నిర్మించారు. త్వరలో నే జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క , తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ల నాయకత్వంలో ప్రభుత్వం తో, సింగరేణి అధికారులు తో చర్చించి అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఇచ్చిన హామీ మేరకు రిలే నిరాహార దీక్ష ను విరమిస్తున్నట్లు కిష్టారం గ్రామ ప్రజలు తెలిపారు . రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికీ డాక్టర్ దయానంద్ స్వయంగా నిమ్మరసం అందించి దీక్ష ను విరమింప చేశారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ కిష్టారం గ్రామ ప్రజలు మాట్లాడుతూ 34 రోజులు నడి రోడ్డు మీద ఎండలో రిలే దీక్ష చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఒక్క రోజు కూడా రాలేదన్నారు. రెండు సార్లు ఓట్లు వేసి మోసపోయామని బాధితులు వాపోయారు. ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం తో సింగరేణి అధికారులు తో, ఖమ్మం జిల్లా మంత్రులు తో మాట్లాడుతున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్ పై ఉన్న నమ్మకం తో ఇచ్చిన హామీ మేరకు దీక్ష విరామిస్తున్నామన్నారు. మా పోరాటానికి మద్దతుగా పనిచేస్తున్న డాక్టర్ దయానంద్ కు కృష్టారం గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## రాజకీయ పార్టీ నాయకులతో

# సమావేశం నిర్వహించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కొత్తగూడెం మార్చి 15 నవభూమి ప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పన, ఓటరు జాబితా సంబంధిత ఫారాలు 6,7,8 లపై రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ లు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు జాబితా పార్టీ జిల్లా ఇంచార్జ్ ధ్రువీకరణ చేసి అందించాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూతులు, ఓటరు జాబితాలో ఏదైనా సమస్యలు ఉంటే సూచించాలని వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో నూతన ఓటరు నమోదు, తప్పుల సవరణ, ఓటర్ తొలగింపు తదితర అంశాలపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన అవసరమని ఆయన తెలిపారు. ఫామ్ 6 దరఖాస్తు ద్వారా నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫామ్ 7 ద్వారా తొలగింపు, అభ్యంతరాలు పై దరఖాస్తు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను బి ఎల్ వో లు విచారణ చేపట్టి, నోటీసులు జారీ చేసిన తర్వాత మాత్రమే తొలగింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓట్ షిఫ్టింగ్ తదితర సేవలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఫామ్ 6,7, 8 లలో 19,514 దరఖాస్తులు రాగా అందులో 10944 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని,1,310 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని మరియు 7,260 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని, రాజకీయ పార్టీ నాయకులకు వచ్చే శనివారం బి ఎల్ ఓ యాప్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, నేషనల్ కాంగ్రెస్, బి ఆర్ యస్, బిజెపి, సిపిఐ, సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.